76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94406 62699
76809 94755
www.rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

Gade Nageswara Rao
Managing Director
cell : 9515153939
7901291111
LASYANJALI CONSTRUCTIONS PVT.LTD.
D.NO.2-315, Main Road, Near Panchayithi Office,
Venkatapalem(v),Thulluru(m), Guntur-522503 AP.INDIA.
E-mail : gade.nageswararao@gmail.com

అమరావతి సంపుటి : 3 సంచిక 46, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 6 - ఆదివారం 12 ఆగస్టు, 2018

వివరాలు2లో...

ఆధార్ భద్రత బట్టబయలు

వివరాలు3లో...

మహిళా పోలీసు అధికారుల సైకిల్ యాత్ర

వివరాలు3లో...

మృత్యువుకు చేరువలో ఉన్నా : ఇర్ఫాన్‌ఖాన్

వివరాలు4లో...

స్వాతంత్ర్య సమరంలో మైనార్టీలు

# 8న మంగళగిరిలో 'స్పెషల్' వర్క్‌షాప్


స్పెషల్ ఆఫీసర్‌ల సమావేశానికి మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కె శశిధర్, జాయింట్ కలెక్టర్ ఎం. డి ఇంతియాజ్

- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- పాల్గొననున్న 1,200 మంది ప్రత్యేక అధికారులు
- గ్రామ, వార్డుల అభివృద్ధి ప్రణాళికలే అజెండా

**రాజధాని వార్తలు ప్రతినిధి, గుంటూరు :** నియోజకవర్గ, మండలస్థాయి స్పెషలాఫీసర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలు, వార్డుల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాల్సి ఉన్న దృష్ట్యా విధివిధానాలను వివరించేందుకు ఒక్కరోజు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. ఈ నెల 8వ తేదీన బుధ వారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే వర్క్‌షాప్‌నకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల నుంచి సుమారు 1,200 మంది స్పెషలాఫీసర్లు హాజరు కానున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో వర్క్‌షాప్ నిర్వహణ ఏర్పాట్లను చూసుకోవాల్సిందిగా జిల్లా యంత్రాంగానికి సీఎంవో నుంచి ఆదే శాలు వెలువడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 1,500 రోజులు పూర్తి అయినందుకు గత నెలలో గ్రా మదర్శిని కార్యక్రమానికి సీఎం చంద్రబాబు వే మూరు నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని స్థాయిల అధికారులు గ్రామాలకు వెళ్లి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, ఇంకా చేయాల్సిన పనులు గురించి వాకబు చేసి ప్రజలతో సంభాషించి ఒక సమగ్ర ప్రణాళికని రూపొం దించాల్సిందిగా సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో ఇంచుమించు అన్ని గ్రామాలు, మునిసిపల్ వార్డుల్లో జరుగుతోన్న విషయం తెలిసిందే. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొంటోన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు తయారు చేసిన ప్రణాళికలు, ఇంకా చేయాల్సిన వాటి గురించి అన్ని జిల్లాల స్పెషలాఫీసర్లతో చర్చించాలని సీఎం నిర్ణయించారు. ఇందుకోసం వర్క్‌షాపు ఏర్పాటు చేయాల్సిందిగా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నాలుగు నెలల క్రితం మంగళగిరిలోని పీకే కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ స్థాయి హ్యాపీ సిటీస్ సమిట్ జరిగిన విషయం తెలిసిందే. సరిగ్గా అదే కన్వెన్షన్ హాల్‌లో స్పెషల్ వర్క్‌షాప్‌ని నిర్వహించబోతున్నారు. సదస్సు ప్రారంభానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై కీలకోపన్యాసం చేస్తారు. అలానే మంత్రులు, సచివాలయ స్థాయి ఉన్న తాధికారులు ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కానున్నట్లు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందింది. సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన కన్వెన్షన్ సెంటర్‌ని సందర్శించి అధికారులతో సంభాషించారు.

## 9న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఎన్నిక : వెంకయ్య



**న్యూఢిల్లీ :** రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు నగారా మోగింది. వర్షాకాల సమావేశాల్లోపే రాజ్యసభకు డిప్యూటీ చైర్మన్‌ను నియమించాలని చైర్మన్ వెంకయ్య నాయుడు నిర్ణయించారు. ఈ నెల 9న రాజ్యసభ ఉప సభాపతి ఎన్నికను నిర్వహించనున్నట్లు వెంకయ్య ప్రకటించారు. 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ నామినేషన్ వేసేందుకు గడువు ఇస్తున్నట్లు చెప్పారు. పీజే కురియన్ పదవీకాలం ముగియడంతో ఖాళీ అయిన డిప్యూటీ చైర్మన్ స్థానాన్ని పదవిని ఎలాగైనా తామే దక్కించుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. 245 మంది సభ్యులు కలిగిన రాజ్యసభలో 122 మంది సభ్యుల మద్దతు ఉంటేనే డిప్యూటీ చైర్మన్ పదవి వరిస్తుంది.

## ఉక్కు కర్మాగారం అడిగితే ఉక్కుపాదమా?



ట్విట్టర్‌లో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఆగ్రహం

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** కడపలో ఉక్కు కర్మాగారం నిర్మాణం గురించి అడిగిన విద్యార్థుల మీద రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా పోలీసు బలగాన్ని ప్రయోగించడంపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జగన్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ సీఎం చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తారు. విద్యార్థుల ఒంటి మీద పడిన ప్రతి ఒక్క దెబ్బ రాష్ట్ర ప్రజల గుండెల మీద మీరు చేస్తున్న గాయమేనని దుయ్యబట్టారు. విద్యార్థి నాయకుడు నాయక్ పరిస్థితి తనకు ఆందోళన కలిగిస్తోందని, ఆయనకు వెంటనే ప్రభుత్వం మంచి వైద్యం అందజేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లు కేంద్ర మంత్రివర్గంలో ఉన్న మీరు.. మీ కేసుల కోసం, లంచాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలి వేయడం వల్లే ఈ రోజు విద్యార్థులు, విపక్షాలు రోడ్డుకెక్కాల్సి వస్తోందని పేర్కొన్నారు. 'గతంలో.. విద్యుత్ చార్జీలు తగ్గించండన్నందుకు బషీర్‌బాగ్‌లో ప్రజల గుండెల మీద కాల్పించారు. ఇప్పుడు గ్రామగ్రామానా, ప్రతి జిల్లాలో మీరు, మీ పార్టనర్లూ చేసిన వందల వంచనల మీద ప్రజలు గర్జిస్తున్నారు. చేతలతో సమాధానమివ్వలేని మీరు వారందరికీ లాఠీలతో, తుపాకులతో సమాధానం ఇస్తారా? బాబు గారు ఇది దుర్మార్గం' అని తూర్పారపట్టారు.

## 16న బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి శంకుస్థాపన



**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** ఈనెల 16న బీజేపీ రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీకి చేరువలో ఎంపిక చేసిన ఎకరం స్థలాన్ని ఆదివారం పార్టీ ప్రతినిధులతో కలిసి కన్నా పరిశీలించారు. ఆ రోజు ఉదయం కేంద్ర మంత్రి పియూష్ గోయల్ భూమిపూజ చేస్తారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి నిర్మాణ పనులను పూర్తి చేసి.. ఏప్రిల్ 6వ తేదీన ప్రారంభిస్తామని కన్నా చెప్పారు.

# చినుకు కోసం



- వేడిగాలులతో ఎండిపోతున్న నాట్లు
- కడప, ప్రకాశం జిల్లాల్లో పడిపోయిన సాగు శాతం
- గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలలో పంటలు ప్రశ్నార్థకం

**రాజధాని వార్తలు, అమరావతి :** నైరుతి రుతుపవనాల సీజన్ సగం ముగిసింది. రాష్ట్రంలో జూన్‌లో కురిసిన వర్షాలు, జూలైలో తగ్గాయి. గడచిన వారం రోజులుగా అనేక ప్రాంతాల్లో వేసవి వాతావరణం కొనసాగుతోంది. ఖరీఫ్‌లో మెట్ట పంటలకు జూలై, ఆగస్టు నెలలే కీలకం. జూలైలో ఉత్తర కోస్తా, దానికి ఆనుకుని గోదావరి జిల్లాల్లో తప్ప రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడింది. రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. నైరుతి సీజన్లో వరకు 2 నెలల్లో ఏపీలో 2,214 మిల్లీమీటర్లకు 13.9 మిల్లీమీటర్ల వర్షపాతం (సాధారణం) నమోదైంది. కడపలో సాధారణం కంటే 71% తక్కువ వర్ష పాతం నమోదు కావడంతో తీవ్రమైన కరవు నెలకొంది. దక్షిణ కోస్తాలోని నెల్లూరులో 34, ప్రకాశం జిల్లాలో 40 శాతం తక్కువ వర్ష పాతం నమోదైంది. కోస్తాలో 2,661.3 మిల్లీమీటర్లకు 281.1 మిల్లీమీటర్లు(సాధారణం కంటే 6% ఎక్కువ), రాయలసీమలో 161.9 మిల్లీమీటర్ల 91.3 మిల్లీ మీటర్ల(సాధారణం కంటే 40శాతం తక్కువ) వర్షపాతం నమోదైంది. రుతుపవనద్రోణి ఉత్తరాదిలో ఉండడం ,బంగాళాఖా తంలో అల్పపీడనాలు లేకపోవడంతోయ కోస్తా సీమల్లో వర్షాభావం కొనసాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో మరో పక్షం రోజుల వరకు రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో ఇదే పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడితే మధ్య కోస్తా వరకు వర్షాలు కురుస్తాయి తప్ప విగిలిన ప్రాంతాలపై అంతగా ప్రభావం ఉండదన్నారు.

బంగాళాఖాతంలో మూడు, నాలుగు అల్పపీడనాలు ఏర్పడినా ఉత్తర, మధ్య కోస్తా వరకు మాత్రమే ప్రభావం చూపాయి. ప్రస్తుతం బంగాళఖాతంలో ఏర్పడ అల్పపీడనాలు బలపడే పరిస్థితులు తక్కువగా ఉన్నాయి. బంగాళాఖాతంలోపాటు దక్షిణాదిలో రుతుపవన ఆవర్తనాలు బలహీనంగా ఉండడంలో వర్షాలు తక్కువగా కురుస్తున్నాయి. ఆగస్టు 6 నాటికి ఉత్తర బంగాళాశాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

### గోబల్ వార్మింగ్‌తోనే మార్పులు

గ్లోబల్ వార్మింగ్‌తోనే నైరుతి రుతిపవనాల్లో మార్పులు చోటు చేసుకుంటునాని ఆంధ్ర విశ్వవిద్యాలయ వాతావరణ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ఓఎస్‌ఆర్ భానుకుమార్ అన్నారు. గడచిన 60 ఏళ్లుగా నైరుతి రుతుపవనాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోందని చెప్పారు.

### రైతు విలవిల

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఖరీఫ్‌లో 39.53 లక్షల హెక్టార్లలో పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా నిర్దేశించింది. ఇప్పటి వరకు కేవలం 19.14 లక్షల హెక్టార్లలో మాత్రమే నాట్లు వేయగలిగారు. అంటే 48 శాతం నాట్లు ముగిశాయి. దీనిలో వరి పంట లక్ష్యం 15.50 లక్షల హెక్టార్లు కాగా 7.25 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. వేరుశనగ 9.23 లక్షల హెక్టార్లకుగాను 3.84 లక్షల హెక్టార్లలో సాగు చేశారు. పత్తి 5.81లక్షల హెక్టార్లకు 3.74 లక్షల హెక్టార్లలో, కందులు 2.33 లక్షల హెక్టార్లలో 1.12 లక్షల హెక్టార్లలో, మొక్కజొన్న 96 వేల హెక్టార్లకు 71 వేల హెక్టార్లలో, మిర్చి 1.31 లక్షల హెక్టార్లకు 23 వేల హెక్టార్లలో నాట్లు వేశారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వలన సాగులో ఏపీ వెనుకబడింది. పైగా రిజర్వాయర్లలో కూడా నీటి మట్టం తక్కువగానే ఉంది. వరి సాగులో ఉభయగోదావరి జిల్లాల్లో నాట్లు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. అయితే గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో వరి సాగు నత్తనడకన సాగుతోంది. నాగార్జునసాగర్

- మిగతా 2లో

Gade Nageswara Rao
gade.nageswararao@gmail.com
cell : 9515153939
7901291111

SAI LASYA
REAL ESTATES & FINANCE CONSULTANCY
If you want to BUY/SALE OF
Agricultural Land, Houses, Sites
and Appartments
VENKATAPALEM Village, Thulluru(m),Guntur (Dt.)

# వారోత్సవాలు సరే.. సదుపాయాలు లేవి ?

(ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా)

**రాజధాని డెస్క్ :** ఆగస్టు 1 నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రారంభమయ్యింది. తల్లిస్తనాల నుంచి మొదటి సారి వెలువడే ముర్రుపాలు చిన్నారులకు తొలి టీకాగా పనిచేస్తుంది. పోషక విలువలు, రోగ నిరోధక శక్తి గల ముర్రుపాలు బిడ్డలకు అందించాలన్న లక్ష్య సాధన కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుటీవో), యూనెసెఫ్ సంయుక్తంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి.

క్రీడలు, మోడలింగ్ వంటివి ఫిట్‌నెస్‌కు అత్యంత ప్రాధాన్యత గల రంగాలు అయినా ఆయా రంగాలకు చెందిన ప్రముఖులంతా బిడ్డలకు స్తన్యం ఇవ్వడంలో ముందున్నారు. టెన్నిస్ స్టార్ సెరినా విలియమ్స్ ఈ విషయంలో ముందువరుసలో ఉన్నారు. తల్లి బాధ్యతలను నెరవేరుస్తూనే వింబుల్డన్ పోటీల్లో పాల్గొంది. ఆ పోటీల్లో విజయం సాధించనప్పటికీ తల్లిగా పూర్తి మార్కులు సాధించారని చెప్పకతప్పదు. స్విమ్‌సూట్ మోడల్ మారా మార్టిన్ ఇటీవల మియామీలో నిర్వహించిన స్విమ్ సూట్ ఫ్యాషన్ షోలో బికినీ వేసుకొని పాపకు పాలిస్తూ ర్యాంప్ వ్యాక్ చేసింది. పద్మాలక్ష్మి, సెలీనా జైట్లీ, ఏంజిలినా జోలీ వంటి మోడళ్లు కూడా స్తన్యమిస్తున్న తమ ఫొటోలను ఆన్‌లైన్ లో ఉంచి స్ఫూర్తి నింపుతున్నారు.అయితే ప్రపంచవ్యాప్తంగా తల్లి తనబిడ్డకు పాలిచ్చే సదుపాయాలు ఎంతవరకు ఉన్నాయో ఒకసారి పరిశీలిద్దాం..

### రాజకీయ వనితలు

ఆస్ట్రేలియన్ సెనేటర్ లారిస్సా వాటర్స్ తన బిడ్డకు పాలిచ్చేందుకు గదికోసం పోరాడారు. చాంబర్లలో పిల్లలకు పాలివ్వడానికి కుదరకపోవడంతో అప్పటివరకు ఉన్న నిబంధనలను సైతం మార్చి తల్లుల కోసం గదిని నిర్మించారు. 116 ఏళ్ల చరిత్ర ఉన్న పార్లమెంటులో ఇలా జరగడం ప్రథమం.


ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో పాపతో సెనేటర్ లారిస్సా వాటర్స్


పార్లమెంట్‌లో బేబితో



న్యూజిలాండ్ ప్రధాని జసింతా ఆర్డరిన్ పార్లమెంటుకు హాజరయ్యేనాటికి ఆమె ఒక బిడ్డతల్లిగా ఉన్నారు. ప్రపంచంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న వారిలో ఆమె రెండోవారు. ఆమె పార్లమెంటు చర్చల్లో ఉండగా, బిడ్డ ఉయ్యాలలోనో లేదంటే స్విమ్మింగ్ ఫూల్‌ల్లోనో ఆడుకుంటూ ఉండేది. దీనిపై న్యూజిలాండ్ స్పీకర్ ట్రివర్ మల్లార్డ్ మాట్లాడుతూ పార్లమెంటుసభ్యుల పిల్లల కోసం మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. పార్లమెంటులో వాడిగా వేడిగా చర్చలు జరుపుతున్నప్పుడు కూడా మధ్యలో తల్లులు పిల్లలకు పాలివ్వాల్సి ఉన్నందున స్నేహపూర్వక వాతావరణాన్ని సభలో నెలకొల్పాలన్నారు. మహిళాపార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ఉండగా వారి పిల్లలను చూడటానికి ఇద్దరు ఆయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరో ఇద్దరు మహిళా సభ్యులు తాము గర్భవతులమని కూడా పార్లమెంటుకు తెలియచేశారు. ఆస్ట్రేలియా, కెనడాలో చనుబాలిస్తున్న పార్లమెంటు సభ్యుల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ప్రపంచంలోని చాలా పార్లమెంట్లు పసివారిని

- మిగతా 2లో

## అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'ప్రజారాజధాని అమరావతి' పుస్తక ప్రచురణ

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యంత ఆధునిక సౌకర్యాలతో ప్రపంచంలోని అత్యున్నత 21వ శతాబ్ది నగరాల సరసన నిలిచేవిధంగా అత్యద్భుతమైన ప్రజా రాజధానిని నిర్మించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పూనుకున్నారు.

ఒక రాష్ట్రానికి ఆధునిక హంగులతో ప్రణాళికాబద్ధంగా నూతన రాజధానిని నిర్మించుకోవడం గొప్ప అవకాశం. రాష్ట్ర పరిపాలనా భవనాలతోపాటు నదుల అనుసంధానం, బహుళార్థ సాధక ప్రాజెక్టులతో ప్రపంచ స్థాయి నగరంగా ఆధునిక అమరావతిని పచ్చదనం, జలకళతో తీర్చిదిద్దాలన్న ఆకాంక్షతో ఆంధ్ర ప్రజలు ఉన్నారు.

పాలకుల, ప్రజల మనోభీష్టాలను గౌరవిస్తూ అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ రాజధాని ఎలా 'ప్రజారాజధాని అమరావతి' కాబోతుందో తెలియజేశేందుకు ఓ పుస్తక రూపాన్ని మీ ముందుంచనున్నది. ఈ పుస్తకం ప్రచురణలో ఆసక్తి కలిగి, భాగస్వామ్యులు కావాల్సినవారు సంప్రదించండి.

ఫోన్ : 9440662699, 7036521002

# ఆధార్ భద్రత బట్టబయలు

- ట్రాయ్ చీఫ్ సవాల్..
- గుట్టువిప్పిన గుజరాత్ యువకుడు

**భా**రత టెలికం నియంత్రణ సంస్థ(ట్రాయ్) చైర్మన్ ఆర్.ఎస్.శర్మ వ్యక్తిగతమైనవిగా భావిస్తున్న వివరాలు లీక్ అయ్యాయి. ట్విటర్‌లో తన ఆధార్ కార్డును పోస్ట్ చేసిన శర్మ తన వివరాలను హ్యాక్ చేయాలంటూ సవాల్ విసిరారు.ఆయన సవాల్‌ను స్వీకరించిన హ్యాకర్లు .. నిమిషాల వ్యవధిలోనే శర్మ వ్యక్తిగతమైనవిగా చెబుతున్న వివరాలను బయటపెట్టారు.శర్మ సవాల్‌ను స్వీకరించి, ఆ వివరాలను లీక్ చేసిన ఎథికల్ హ్యాకర్లలో తాను కూడా ఉన్నట్టు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన కనిష్క్ సజ్నాని చెప్పారు. గతంలో కేవలం ఒక్క రూపాయికే న్యూ ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు ఎయిర్ ఇండియా విమానంలో బిజినెస్ క్లాస్ టికెట్ బుక్ చేసిన హ్యాకర్ కూడా ఇతడేనని వార్తలు వచ్చాయి. తాజాగా ఆర్.ఎస్. శర్మ ట్విటర్‌లో చాలెంజ్ విసిరిన తర్వాత.. ఆయన వ్యక్తిగతమైనవిగా భావిస్తున్న అధికారిక మొబైల్ నంబరు, కొత్త, పాత చిరునామాలు, పుట్టిన తేదీ, పాన్ కార్డు నంబరు, ఓటర్ ఐడీ నంబరు.. ఆయన మొబైల్ ఫోన్ మోడల్ పేరు.. ఆ ఫోన్‌లోని సిమ్ కార్డును జారీ చేసిన సంస్థ పేరును హ్యాకర్ బహిర్గతం చేశారు. శర్మకు ఎయిర్ ఇండియా జారీ చేసిన ఫ్రీక్వెంట్ ఫ్లయర్ నంబర్‌ను కూడా హ్యాకర్ బయటపెట్టారు.

ట్రాయ్ చైర్మన్‌విగా భావిస్తున్న వివరాలను కనిష్క్ సజ్నానితో పాటు.. ఫ్రాన్స్‌కు చెందిన మరో హ్యాకర్ కూడా బహిర్గతం చేశారు.12 అంకెల ఆధార్ సంఖ్య ఆధారంగా ఆ వివరాలు బయటపడటంతో ఇప్పుడు ఆధార్ డేటాబేస్ గోప్యత, భద్రతపై అనేక ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.అయితే.. ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. "ఆధార్ సంఖ్య ఆధారం నుంచి కానీ, ఇతర వెబ్‌సైట్ల నుంచి కానీ ఎలాంటి సమాచారామూ బయటకు రాలేదు. వాళ్లు కేవలం ఆర్.ఎస్. శర్మ పేరుతో గూగుల్‌లో వెతికి ఆ వివరాలు పొందారు. ఆధార్‌ను వ్యతిరేకించే వారు చీప్ పబ్లిసిటీ కోసం సృష్టించిన నకిలీ వార్త ఇది. ఆధార్ డేటాబేస్ భద్రంగా ఉంది"

## వ్యక్తిగత వివరాలు బయటికొస్తే

ఆర్థిక, నగదు సంబంధిత మోసాల్లో దీని ప్రభావం ఎలా ఉంటుందని ఆయన్ను అడగ్గా కొంతకాలం క్రితం ఒక సీఈఓ బహిరంగంగా తన సోషల్ సెక్యూరిటీ నంబర్ ప్రకటించారు. తర్వాత ఆయన వ్యక్తిగత వివరాలు 13 సార్లు చోరీకి గురయ్యాయి. ఎవరో ఆయన సమాచారంతో నకిలీ గుర్తింపు తయారు చేశారు. 500 అమెరికన్ డాలర్ల లోన్ తీసుకున్నారు. కానీ ఆ సీఈవోకు అది ఎవరనేది ఇంకా తెలీలేదు" అని కనిష్క్ చెప్పారు.ఇలా లీక్ చేసే వివరాల్లో కొన్ని ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని శర్మ చెప్పారు. కానీ అవి నిజమైనవా, కాదా అనే విషయాన్ని ధ్రువీకరించలేదు.ఇటు శర్మ సవాలులో అర్థం లేదని కొందరు సోషల్ మీడియా యూజర్లు అంటున్నారు.

విజయ్ మూర్తి అనే ఒక ట్విటర్ యూజర్ "నువ్వు ఏం నిరూపించాలనుకుంటున్నావ్. నీ డేటాను లీక్ చేయలేరని చూపించాలని అనుకుంటున్నావా, అది తెలివితక్కువ పని. ప్రజల ప్రైవసీని గౌరవించండి" అని పోస్ట్ చేశాడు.దీనిపై స్పందించిన శర్మ, "నేను ఏదీ నిరూపించాలని అనుకోవడం లేదు. నా 12 అంకెల ఆధార్ నంబర్ తెలుసుకున్నంత మాత్రాన మీరు నన్ను ఏం చేయలేరని చెప్పాలనుకున్నా. ఆధార్ కార్డ్ ప్రైవసీ లీక్ అంటూ వచ్చే వార్తలు తప్పని చూపించాలని అనుకుంటున్నా" అన్నారు.



ఆర్.ఎస్. శర్మ



కనిష్క్ సజ్నాని


అన్నారని ఎకనామిక్ టైమ్స్ పత్రిక పేర్కొంది.

"నా ఆధార్ నంబర్ 7621 7768 2740 ఇప్పుడు మీకు సవాల్ విసురుతున్నాను. మీరు నాకు ఎలా హాని చేయగలరో ఒక నిర్దిష్టమైన ఉదాహరణ చూపించండి" అంటూ శనివారం ఎ ఆర్.ఎస్.శర్మ ట్వీట్ చేశారు.ఈ ట్వీట్ మీద సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడిచింది. కొందరు ఇలా చేయడం సరికాదని హెచ్చరించారు. కొందరేమో.. "ఆయన వివరాలను బయటపెడతాం. కానీ లీక్ చేసిన తర్వాత మా మీద ఎలాంటి చర్యలూ తీసుకోబోనని ఆయన(శర్మ) హామీ ఇవ్వాలి" అని కోరారు. అందుకు శర్మ స్పందిస్తూ.. "చూపించు మిత్రమా! మీ మీద ఎలాంటి చర్యలూ తీసుకోబోనని హామీ ఇస్తున్నా" అని మరో ట్వీట్ చేశారు.

**ఎలా లీక్ చేశారు?**

ఆ వివరాలను ఎలా బయటపెట్టగలిగారో ఎథికల్ హ్యాకర్ కనిష్క్ వివరించారు. "శర్మకు చెందిన ఒక మొబైల్ నంబర్‌ను ఓ ట్విటర్ వినియోగదారుడు లీక్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తర్వాత శర్మ మరో మొబైల్ నంబర్, చిరునామాలు, పుట్టిన తేదీతో పాటు మరికొన్ని వివరాలను నేను బయటపెట్టాను" కనిష్క్ చెప్పారు.

"నాకున్న హ్యాకింగ్ నైపుణ్యంతో ఆ వివరాలను వెలికితీశాను. ఆ సమాచారంతో ఆయన ఓటర్ ఐడీ కార్డు నంబర్ కూడా కనుక్కోగలిగాను" అని చెప్పారు. "ఆ తర్వాత ఆయన పాన్ కార్డు నంబర్ తెలుసుకున్నాను. ఈ వివరాలతో ఆయనకు ఎయిర్ ఇండియా జారీ చేసిన ఫ్రీక్వెంట్ ఫ్లయర్ నంబర్‌ను కూడా కనుక్కున్నాను. ఆయనకు సంబంధించిన రెండు ఈమెయిళ్లు కూడా లీకయ్యాయి. ఆయన వివరాలను బయటపెట్టడానికి ఆ ఈమెయిళ్లను కూడా హ్యాకర్లు వాడుకుంటారు. ప్రభుత్వ వెబ్‌సైట్లలో అనేక బగ్‌లు(ప్రోగ్రామింగ్ కోడింగ్‌లో లోపాలు) ఉన్నాయి. అవి చాలా ప్రమాదకరం. పుట్టిన తేదీ, ఈమెయిల్ అడ్రస్, మొబైల్ నంబర్‌తోనూ ఒక వ్యక్తి పూర్తి వివరాలను కనుక్కోవచ్చు" అని కనిష్క్ చెప్పారు."శర్మకు చెందిన ఇంకా ముఖ్యమైన వివరాలను కూడా హ్యాక్ చేసి ఉంటారు. కానీ.. వాటిని ఇంకా ఎవరూ బయటపెట్టడంలేదు. ముమ్ముందు




వెల్లడించవచ్చు" అని అన్నారు.

**ఆధార్ నంబర్ లీకైతే**

ఆధార్ కార్డుల డేటాబేస్ చాలా సున్నితమైనదని, అందులో లోపాలు ఉండి ఉంటాయని కనిష్క్ అంటున్నారు.ఆ లోపాల వల్ల ఆధార్ డేటా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఆ వివరాలతో ఎవరైనా నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించే అవకాశం ఉంటుంది. దాంతో వ్యక్తుల గోప్యతకు భంగం కలిగే అవకాశం ఉంది. "ఆ వివరాలతో నకిలీ ఖాతాలు సృష్టించి ఆర్థిక నేరాలకు పాల్పడే ప్రమాదం కూడా ఉంటుంది."ఏవైనా తీవ్రవాద సంస్థలు భారీ స్థాయిలో డేటాను అపహరిస్తే, అది జాతీయ భద్రతా అంశంగా మారుతుంది.ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉంది. కానీ మన గుర్తింపు చోరీ అనేది చాలా సున్నితమైన అంశం

**డేటాకు రక్షణ ఎలా ?**

ఆధార్ డేటాబేస్, ఆ వెబ్ సైట్లలో లోపాలను ప్రభుత్వం సరిచేయవచ్చా అనే ప్రశ్నకు కనిష్క్ "ప్రభుత్వం భారత్‌లో ఒక బగ్ ఫైండింగ్ ప్రోగ్రాం పరిచయం చేయాలని" అన్నారు.తమ వ్యవస్థలో ఇలాంటి లోపాలను కనుగొన్నవారికి అధికారులు బహుమతులు ఇవ్వాలి.ప్రభుత్వం సెక్యూరిటీ డేటాను మరింత సురక్షితం చేయాలి, వీలైనంత వరకూ దాన్ని ఎవరితోనూ పంచుకోకుండా ఉంచాలన్నారు. ఈ వివరాలు ట్రాయ్ చీఫ్ ఆర్ఎస్ శర్మకు సంబంధించినవే అని ఎలా చెప్పగలరు అని అడిగినపుడు "లీకైన వివరాలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్న వివరాలతో మ్యాచ్ అందులో ఓటర్ ఐడీ, పాన్ వివరాలు ఉన్నాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే లీక్ చేసిన వివరాలు తప్పని శర్మ కూడా ఖండించలేదు. ట్రాయ్ చీఫ్ సవాలుకు మొట్టమొదట ఎలియట్ అండర్సన్ అనే ఒక ట్విటర్ యూజర్ స్పందించినట్టు తెలుస్తోంది.అండర్సన్ ఒక ఫ్రెంచ్ హ్యాకర్ అని కనిష్క్ చెప్పాడు. అతడు హై ప్రొఫైల్ ఈవెంట్స్‌లో బగ్స్ వెతకడంతో అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాడని కనిష్క్ వెల్లడించాడు.

## కనిష్క్ సజ్నానీ గురించి

కనిష్క్ డ్రాపవుట్ ఇంజనీర్. హ్యాకింగ్ రంగంలో తన నైపుణ్యాన్ని పెంచుకోవడానికి అతడు తనకు తానుగా ఆన్ లైన్ స్టడీని ఎంచుకున్నారు. గతంలో అతడు ట్రావెలింగ్, ఆన్‌లైన్ కంపెనీ వెబ్‌సైట్స్‌లో ఒక బగ్ గుర్తించారు.భారతీయ రైల్వే క్యాటరింగ్ సిస్టమ్‌లో కూడా లోపాన్ని గుర్తించిన కనిష్క్ దాని గురించి వారికి ఫోన్ చేసి చెప్పారు.ఐఆర్‌సీటీసీ క్యాటరింగ్ యాప్‌లో లోపాలను నిరూపించడానికి అతడు 3 రూపాయలకే ఒక కడాయి చికెన్, ఆరు రూపాయలకు ఒక నాన్ ఆర్డర్ ఇచ్చారు.వివిధ సంస్థలు తమ వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించడానికే తను ఇలా చేస్తున్నట్టు కనిష్క్ చెప్పాడు. డబ్బుల అవసరాల కోసం ఇలాంటి పనులు చేయడం లేదన్నారు.ఆన్ లైన్ కోర్సులో చేరేందుకు తనిష్క్ ఇటీవలే గూగుల్ నుంచి స్కాలర్‌షిప్ పొందాడు. డేటా ప్రైవసీ అనేది చాలా చాలా సున్నితమైన అంశం అని చెబుతున్నారు."భారతదేశంలో దీని గురించి ఇంకా అంత అవగాహన లేదు. మనం రష్యా, అమెరికా లాంటి దేశాల్లో జరుగుతున్న హ్యాకింగ్ ఘటలను చూస్తే, డేటా ప్రైవసీ అనేది ఎంత ముఖ్యమో మనకు అర్థమవుతుంది" అని కనిష్క్ చెబుతున్నారు. అంతేకాదు కావాలంటే ఆధార్‌నెంబర్‌తో ప్రధాని సమాచారాన్ని కూడా హ్యాక్ చేయగలమంటున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం, అధికారులు దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలి.

## రాజధాని వార్తలు కలం

### అనుభవానికి పరీక్ష

వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల రణరంగానికి అన్ని పార్టీలు తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితిని అత్యంత అనుభవజ్ఞుడైన చంద్రబాబు ఏ విధంగా ఎదుర్కొంటారో వేచి చూడాలి. నిజానికి ఇప్పటి పరిస్థితి 2009లో మాజీ ముఖ్యమంత్రి కీ.శే. వైఎస్ రాజశేఖర రెడ్డి ఎదుర్కొన్న పరిస్థితులను పోలి ఉంది. అప్పుడు కూడా అధికారంలోని కాంగ్రెస్‌కు టీడీపీ, చిరంజీవి కొత్తగా ప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీతో పాటు కమ్యూనిస్టులు గట్టిగా పోటీ ఇచ్చినప్పటికీ రాజశేఖరెడ్డి పథకాల ముందు, జనాకర్షణ ముందు నిలవలేకపోయారు. అంతేకాదు ఆయన ఎన్నికల్లో హామీలే కాకుండా ఇంకా ఎక్కువే అమలు చేశామని (క్రెడిబులిటీ) విశ్వసనీయతపై ముందుకెళ్లారు. దాంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 సీట్లకు 156 సీట్లలో విజయం సాధించారు. ( ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 148 సీట్లు ఉంటే సరిపోతుంది.) విభజన తర్వాత మనకు 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అప్పటి చిరంజీవి ప్రజారాజ్యం స్థానంలో ప్రస్తుతం పవన్‌కల్యాణ్ జనసేన రాగా, ఆయనతో కలసి నడవడానికి వామపక్షాలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఇదే సమయంలో వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టి తన పార్టీ వైసీపీని బలోపేతం చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఆయన పట్టుకోల్పోయిన గోదావరిజిల్లాల్లో మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తునానరు. ఇదేసమయంలో కీలకమైన కాపు రిజర్వేషన్లపై తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా వెల్లడించారు. అది కాపు నాయకులైన ముద్రగడ పద్మనాభం వంటి నాయకులకు ఆగ్రహం కలిగించినా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వరాదని జగన్ వెల్లడించిన విషయం ప్రజలకు స్పష్టత నిచ్చేదిగా ఉంది. గత ఎన్నికల్లో కూడా రైతురుణాల మాఫీ కేంద్రానికి సంబంధించింది నేను వాటిపై హామీ ఇవ్వలేనని స్పష్టంగా చెప్పినప్పటికీ ఆయన ఓటింగ్ శాతం తగ్గలేదు కాని, సినీనటుడు పవన్ కల్యాణ్ తెలుగుదేశాన్ని బలపరుస్తూ ప్రచారంలో పాల్గొనడంతోపాటు తేడా వస్తే ప్రశ్నిస్తానని చెప్పడంతో గోదావరి రెండు జిల్లాల్లో ఆ సామాజిక వర్గం ఆయన ప్రచారానికి అనుగుణంగా ఓటేయడంతో వైసీపీ 5లక్షల ఓట్ల తేడాతో ఓడిపోవాల్సి వచ్చింది.

అయితే ప్రస్తుతం జగన్ వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. 2011 జనాభా సర్వే ప్రకారం కాపులు 15.2, శాతం కాగ, బీసీల్లోని బెస్త 0.7, చాకలి 4.2,దేవాంగ,2.1, దూదేకులు 0.4, గొల్ల 6.3 గవర 0.4, ఈడిగ 1.0 జంగం 0.4, విశ్వబ్రాహ్మణ 2.1, కమ్మరి 0.9, కూర్మ 1.3, మున్నూరు కాపు 0.8, మంగలి 1.3, ముతరాస్ 3.3, సాలి2.9, తెలగ 5.2, ఉప్పర0.6,వడ్డెర 1.8, బలిజ 3.0,మిగతావారు 5.4 ఉన్నారు. వీరి జనాభా శాతం 40.7 శాతం ఉంది. దీంతో కాపులను కాదన్నా.. వీరి ఓట్లు పడే అవకాశం ఉంది. ఇప్పటికే కాపులను బీసీల్లో చేర్చుతామన్న ప్రకటనతో తెలుగుదేశంపై వారంతా గుర్రుగాఉన్నారు.

పార్టీ అధికార నేతలు కాపులు విషయంలో మరిన్ని వ్యాఖ్యలు చేస్తే ఎన్నికల్లో వారికి చేటుతెస్తుందని గుర్తుంచుకోవాలి. ఓసీ కులాలైన బ్రాహ్మణ 3.0, క్షత్రియులు 1.2, కోమటి 2.7, కమ్మ 4.8, రెడ్డి 6.5, వెలమ 3.0, ఉన్నారు. మొత్తం వీరి శాతం 21.5 శాతం ఉంది. వీరిని తటస్థులుగా భావించనప్పటికీ జగన్ గెలుపుకు మార్గం సుగమనమవుతుంది. అయితే కాపు కార్పొరేషన్‌కు 10 వేల కోట్లు కేటాయిస్తామని చెబుతూ వారిని మచ్చిక చేసుకుంటుండగా, పవన్‌పై అభిమానుల నమ్మకాలు సన్నగిల్లాయని చెప్పక తప్పదు. ఇప్పటికే అధికారపార్టీపై ఉండే అసంతృప్తి ప్రజల్లో ఉంది. వీటన్నింటినీ నిలువరిస్తానికి ఆయన కాంగ్రెస్‌తో జతకట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 25 అసెంబ్లీ, మూడు పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు వస్తున్నాయి. అయితే ప్రత్యేక హోదా, కడప ఉక్కుఫ్యాక్టరీ వంటివి కాంగ్రెస్ చట్టం చేయలేదన్న ఆగ్రహం ఇంకా ప్రజల్లో ఉంది. ఏది ఏమైనా ఈ నేపథ్యంలో చంద్రబాబు అనుభవానికి రానున్న ఎన్నికలు పరీక్షే అని చెప్పక తప్పదు.




# వారోత్సవాలు సరే.. సదుపాయాలు లేవి ?

(మొదటిపేజీ తరువాయి)



పార్లమెంటుకు తేవడంపై నిషేధం విధించాయి. కొద్దిపాటి విరామంతో రోజంతా చర్చల్లో పాల్గొన వలసి ఉండటంతో పసివారిని అనుమతించ లేకపోతున్నామని ఆయా పార్లమెంట్లు స్పష్టం చేశాయి. జపాన్ ఎంపీ యూకా ఒగట్టా ఏడునెలల బిడ్డను తీసుకొని పార్లమెంటుకు వెళ్లగా ఆమెను బయటికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. చాలా మంది మహిళలకు ఇటువంటి చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఏప్రిల్‌లో అమెరికా నిబంధనలు సడలించి సెనేటర్ టమ్మీ డక్‌వర్త్‌ను ఆమె వనజాత శిశువు మెయిలేతో వచ్చి ఓటు వేసేందుకు అనుమతించారు. నాసా అధ్యక్షస్థానానికి జరిగిన ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా వేసేందుకు ఆమె ఈ సందర్భాన్ని వినియోగించుకునానరు.

న్యూజిలాండ్‌లో మాత్రం తండ్రులు కూడా వారి పిల్లలను తెచ్చుకునే అవకాశం ఉంది. మరి కొన్ని దేశాల్లో తల్లులతోపాటు తండ్రులకు కూడా సెలవలు మంజూరు చేస్తున్నారు. న్యూజిలాండ్ తల్లులకు పార్లమెంటుకు తమ పిల్లలను తెచ్చుకునే వెలుసుబాటు ఉంది. ఈ ఏడాది జూన్ 1న న్యూజిలాండ్ ప్రధాని జసిందా ఆర్డరన్ బిడ్డకు జన్మనివ్వగా, పాకిస్థాన్ మాజీ ప్రధాని బెనజీర్ బుట్టో 1990లో ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రధాని అయిన తర్వాత బిడ్డతల్లిగా మారారు.

**అసోం ఎమ్మెల్యే అంగూర్‌లత**

మన దేశంలోనూ అలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుంది.. అసోం ఎమ్మెల్యే అంగూర్‌లత తన బిడ్డకు పాలివ్వడానికి ఒక రూము ఇవ్వాలని కోరినప్పుడు చాలా మంది ఆశ్చర్యపోయారు. 'ఏం చేయమంటారు.. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి హాజరయ్యేనాటికి నెల రోజుల పాప ఉంది. దాంతో నాకు 6 నెలల మెటర్నిటీ లీవు పొందేందుకు వీలు లేకపోయింది. అసెంబ్లీలో ప్రత్యేకంగా ఒక గది ఉంటే బిడ్డకు పాలిచ్చే అవకాశం ఉంటుంది' అని ఆమె అన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది అంతేకాదు .. ఆమెకు ఒక గదిని కూడా ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఉద్యోగినులకు కూడా ఇలాంటి సదుపాయం కలిగించాలని ఆమె ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు కూడా..చనుబాలిచ్చే తల్లులకోసం రైల్వే, బస్ స్టాండుల్లో ప్రత్యేక గదులు నిర్మించిన ఘనత తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకే చిక్కింది.


కేరళ పత్రిక గృహ లక్ష్మి ఈ ఏడాది మార్చిలో బిడ్డకు పాలిస్తున్న మోడల్ ఫోటో కవర్ పేజీపై ప్రచురించారు. దీనిపై జాతీయ స్థాయిలో పెద్ద దూమారం లేచింది. మహిళా దినోత్సం సందర్భంగా వారు ఈ ఫోటో ప్రచురించి 'అలా చూడకండి మేము మా పిల్లలకు పాలివ్వాలి' అని ముద్రించారు కూడా.. దీనిపై వివరణ ఇచ్చిన పత్రిక సంపాదకులు మాన్సీ జోసఫ్ బహిరంగ ప్రదేశాల్లో కూడా తల్లులకు ఇబ్బంది లేకుండా పిల్లలకు చనుబాలు అందించడమే తమ ఉద్దేశ్యమన్నారు. ఏది ఏమైనా ప్రపంచవ్యాప్తంగా చనుబాలు ఇచ్చే తల్లులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

## ఏపీ విభజన చట్టంపై సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం

### ఏఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఏపీ విభజన చట్టంపై సుప్రీంకోర్టులో తాను దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ప్రారంభమైందని ఏఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు తెలిపారు. ఈ మేరకు పీసీసీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విభజన చట్టంపై హామీలు నెరవేర్చడంలో జాప్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డితోపాటు తాను సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశామని వివరించారు. దీనిపై విచారించిన కోర్టు ఇప్పటి వరకూ కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదంటూ కేంద్రాన్ని ప్రశ్నించిందని తెలిపారు. విభజన చట్టానికి చెందిన అన్ని పిషన్లను కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

## కరుణానిధిని పరామర్శించిన సీఎం చంద్రబాబు



**చెన్నై:** కావేరీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీఎంకే అధినేత కరుణానిధిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. శనివారం ఉదయం చెన్నై చేరుకున్న సీఎం చంద్రబాబు నేరుగా కావేరీ ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కరుణానిధిని పరామర్శించి ఆయన ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన స్టాలిన్ ఆయనకు దగ్గరుండి మరీ కరుణానిధి ఆరోగ్య పరిస్థితి వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సీనియర్ నేత వీరమస్తాన్‌రావు ఉన్నారు. తీవ్ర అస్వస్థతతో గత నెల 27న కావేరీ ఆస్పత్రిలో చేరిన కరుణానిధి క్రమంగా కోలుకుంటున్నారు. రెండు రోజుల నుంచి అరగంట పాటు కుర్చీలో కూర్చోబెట్టి కరుణానిధికి ప్రత్యేక ఫిజియోథెరపీని వైద్యులు అందజేస్తున్నారు. కరుణానిధి పూర్తిగా కోలుకుంటున్నారని డీఎంకే వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు వైద్యులు బులిటెన్‌ను విడుదల చేశారు.

## ఎస్టీ అన్‌ట్రైన్డ్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు

**రాజధాని వార్తలు ప్రతినిధి, అమరావతి :** 2000-డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ, 2001-డీఎస్సీల ద్వారా అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులుగా నియమించిన ఎస్టీ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాకమిషనర్ కె. సంధ్యారాణి ఆర్సీ నంబరు-2096 విడుదల చేశారు. టీచర్ ట్రైనింగ్ పొందిన రోజు నుంచి అన్‌ట్రైన్డ్ కాలానికి మొత్తంగా ఈ నోషనల్ ఇంక్రిమెంట్లను ఇస్తారు.

(మొదటిపేజీ తరువాయి)

డ్యామ్ నుంచి ఖరీఫ్‌కు ఇప్పటి వరకు సాగు నీరు విడుదల చేయలేదు. ఫలితంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలలో పంటలు సాగు చేసే పరిస్థితి లేకుండా పోయింది. అడపా కురిసిన వర్షాలు ద్వారా కొంత ఆయకట్టులో పత్తి నాట్లు వేశారు. అయితే అవి కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వారం రోజులుగా ఎండలు మండిపోవడంతోపాటు వేడిగాలుల వలన నాట్లు మొలకెత్తినప్పటికీ తేమలేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. రాయలసీమలో కూడా వేరుశనగ పంట పెద్ద ఎత్తున సాగు చేశారు. ఇక్కడ కూడా ఇదేపరిస్థితి తలెత్తింది.

**ఆరు జిల్లాల్లో 50 శాతానికి పైగా సాగు**

రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో 50 శాతానికి పైగా సాగు చేయగలిగారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఖరీఫ్ సాగు లక్ష్యం 2.62 లక్షల హెక్టార్లు కాగా 2.23 లక్షల హెక్టార్లలో నాట్లు వేశారు. అంటే 85 శాతం సాగు పనులు జరిగాయి. కృష్ణాజిల్లాలో సాగు లక్ష్యం 3.23 లక్షల హెక్టార్లకు 2.48 లక్షల హెక్టార్లలో సాగు పనులు చేశారు. అంటే ఇక్కలు 77 శాతం పనులు ముగిశాయి. చిత్తూరు జిల్లోలో 78 శాతం, శ్రీకాకుళం జిల్లాలో 55 శాతం, కర్నూలు జిల్లాలో 53 శాతం, తూర్పుగోదావరి జిల్లాలో 50 శాతం పనులు జరిగాయి.

**కరవు మండలాల గుర్తింపుపై ముమ్మర కసరత్తు**

ఎపీ వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ మురళీధర్‌రెడ్డి రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు. ఈ నేపథ్యంలో కరవు మండలాల గుర్తింపుపై ముమ్మర కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో ప్రధానంగా కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురము, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కరవు మండలాలు ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ

## చినుకు కోసం

ఆరు జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు అయ్యింది. అయితే కరవు మండలాలుగా ప్రకటించాలంటే పలు అంశాలలో నిపుణులు పరిశీలన చేయాలి. ఈ నేపథ్యంలో పరిశీలన జరుగుతోంది. ఈ నులాఖరులో కరవు మండలాలను ప్రకటించే అవకాశాలున్నాయి.

**తీరని తాగునీటి కష్టాలు**

వేసవి వెళ్ళినా రాష్ట్రంలో దాహార్తి సమస్య వెంటాడుతూనే ఉంది. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నా.. ఎదో ఒక చోట దాహం కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రధానంగా కావాల్సిన మేర వర్షపాతం లేకపోవటం నీటి కష్టాలు అధికమవ్వటానికి కారణంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 670 మండలాల్లో 257 మండలాల్లో వర్షపాతం లోటు ఉండగా, మరో 114 మండలాల్లో అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో భూగర్భ జలాలు అడుగంటి నీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాలోనే పలు పాంత్రాల్లో తాగునీటి సమస్య ఉందంటే ఇతర జిల్లాలో ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం తాగునీరు నేటికీ సక్రమంగా అందుతున్న దాఖలాలు కనిపించకపోవటం శోచనీయం. రాష్ట్రంలో 400 నుంచి 500 చెరువులు నీరు లేక కళ తప్పాయి. దాదాపు 1500 పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటి వరకు 937 నివాసాలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసినట్లు



తెలుస్తుంది. అయితే తాగునీటి సమస్య ట్యాంకరాలతో పూర్తి స్థాయిలో పరిష్కారం కావటంలేదు. వర్షపు నీటిని నిల్వ చేసి వాటిని తిరిగి వినియోగించుకునే ఇంజెక్షన్ బావుల ఏర్పాటు పై కసరత్తు ముమ్మరం చేశారు. ఈ విధానం అనంతపురం జిల్లాలో విజయవంతం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ బావుల వినియోగంతో తాగునీటి ఇక్కట్లు పరిష్కరించడం సులభతరమవుతుందని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే నీటి కొరత ఉందని గుర్తించిన ప్రతి ప్రాంతానికి ట్యాంకర్లు పంపిస్తున్నామని తెలియచేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వివరాలు చూస్తే గత మూడు నెలల్లో అత్యధికంగా ప్రకాశం జిల్లాకు అందించినట్లు తెలుస్తోంది. ఇష్టానుసారంగా బోర్లు తవ్వటం వల్లనే భూగర్భ జలాల వినియోగంపై నియంత్రణ లేకుండా పోయిందని, త్వరలోనే పటిష్ట చర్యలు చేపడతామని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**మీరూ స్పందించండి**

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు **రాజధాని వార్తలు** వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహ
ఈ దిగువ ఉన్న వాట్సప్ నంబర్లకు పంపించండి.

**94406 62699**

### మహిళలు,బాలలపై నేరాలను అరికట్టేందుకు

# మహిళా పోలీసు అధికారుల సైకిల్ యాత్ర

**బాలులు, మహిళలపై నేరాలు పెరుగుతుండటం పోలీసులకు సవాలుగా మారింది. దీంతో వారి తమ విధుల పరిధిని విస్తృతం చేస్తున్నారు. దీనిలో భాగంగా కర్నూలు మహిళా పోలీసులు జిల్లాలో 1500 కిలోమీటర్లలో నెలన్నరపాటు 'చైతన్య యాత్ర' పేరుతో సైకిల్ యాత్ర ప్రారంభించారు.**



బాలలు, మహిళలపై నేరాలను నిరోధించేందుకు అవగాహన కోసం చైతన్య యాత్ర పేరుతో మహిళా పోలీసులు జూలై 14 నుంచి సైకిల్ ర్యాలీ చేపట్టారు. కర్నూలు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు గోపీనాథ్ జెట్టి కొండారెడ్డి బురుజు వద్ద ఈ ర్యాలీని ప్రారంభించారు. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఈ ర్యాలీతో అవగాహన కలిగిస్తుందని ఆయన ఆకాంక్షించారు. బాలికా వివాహాలు, వరకట్నం, లైంగిక హింస, ఆత్మహత్యలు , ఈవ్ టీజింగ్‌లపై అవగాహన కలిగించి మహిళలకు ఆత్మవిశ్వాసం కలిగించే విధంగా ఈ ర్యాలీని రూపొందించారు. ఇందుకోసం కుటుంబాన్ని, స్నేహితులను విడిచిపెట్టి నెలన్నర పాటు ఈ యాత్ర కొనసాగిస్తారు. కర్నూలు పౌరులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, మీడియా ఈ ర్యాలీని విజయవంతానికి సహకరించాలన్నారు. మహిళల రక్షణ బృందాలు (షీ టీంలు) సహకారంతో మరిన్ని ర్యాలీలు చేపడతామన్నారు. ఈ ర్యాలీలో జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతానికి తిరిగి ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పోలీసులు అందించే సహాయ సహకారాలను తెలియచేస్తారన్నారు.

ఆమె

మహిళల భద్రతకోసం 20 షి టీములను ఏర్పాటు చేశామని జెట్టి ప్రకటించారు. కొద్ది ఏళ్లుగా మహిళలు, బాలలపై నేరాలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు మహిళా రక్షణ టీంలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పాఠశాలలు, కళాశాలలో ఈవ్ టీజింగ్‌పై వారు అవగాహన కల్పించనున్నారు. పనిచేసే ప్రదేశాల్లో లైంగిక హింస, దానిని ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్త చర్యలపై అపార్టు మెంటు, కాలనీల వాసులకు మెళుకువలు నేర్పుతారు. బాలికల్లో గుడ్ టచ్- బాడ్ టచ్‌పై ఏడాదిగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ టీంలో 14 మంది ఉన్నారని, ఎస్ఐ ఎల్ విజయ లక్ష్మి నేతృత్వం వహిస్తారని వీరంతా 1500 కిమీ సైకిల్ ర్యాలీ జరుపుతారన్నారని ఉమెన్ పోలీసు స్టేషన్ డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటాద్రి వెల్లడించారు.

## కాలమ్

### ఆషాఢ మాసంలో

# గోరింటాకు ఎందుకు!

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు... గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు పోరుతూ ఉంటారు. ఎందుకంటే..

జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాల ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షపు నీటిలో నానక తప్పదు. ఇక పోలం పనులు చేసుకునేవారు, ఏరు దాటాల్సి వచ్చేవారు... ఈ కాలంలో కాళ్లూ,, చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది. ఆషాఢమాసం నాటికి గోరింటా చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటను కోయడం వల్ల చెట్టుకి ఏమంత హాని కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి.

ఆషాఢం నాటికి వాతావరణం ఒక్క సారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో ఆకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాలబారిన పడకుండా చేస్తుంది. గోరింట.

ఆషాఢంలో కొత్త పెళ్లి కూతుళ్లు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట, వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది. పుట్టింట ఉన్న మనసు, మెట్టినింట ఉన్న భర్త ఆరోగ్యాన్ని కాంక్షిస్తుంది. వేళ్లకి గోరింట పెట్టుకోవడం వల్ల కంటికి నదరుగానే కాకుండా గోళ్లు పెళుసుబారిపోకుండా, గోరుచుట్టు వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

ఆయుర్వేదం ప్రకారం గోరింటి ఆకులే కాదు... పూలు, వేళ్లు, బెరడు, విత్తనాలు... అన్నీ ఔషధయుక్తాలే! గోరింట పొడిని మందుగా తీసుకోవడం, గోరింటతో కాచిన నూనెని వాడటం మన పెద్దల చిట్కా వైద్యంలో ఉన్నదే! కేవలం ఆషాఢంలోనే కాదు... అట్లతద్దినాడూ, శుభకార్యాల సందర్భంలోనూ గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు సూచిస్తూ ఉంటారు. అలా ఏడాదికి కొన్నిసార్లైనా గోరింట అందించే ఆరోగ్యాన్ని అందుకోవాలన్నది పెద్దల ఉద్దేశం కావచ్చు.

ఆషాఢంలో గోరింట పెట్టుకోమన్నారు కదా అని చాలామంది ఎక్కడపడితే అక్కడ దొరికే కోన్ల మీద ఆధారపడుతూ ఉంటారు. గోరింట మన శరీరానికి తాకినప్పుడు అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ చాలా రకాల కోన్లలో, కృత్రిమంగా ఎరుపు రంగుని కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల ఆరోగ్యం మాట అటుంచితే అలెర్జీలు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి ఆషాఢంలో పుష్కలంగా లభించే గోరింటాకుని వాడుకునేందుకే ప్రాధాన్యతని ఇవ్వాలి.

## స్వస్థతా ప్రార్థనల్లో పాల్గొనండి

### పాస్టర్ ఇమ్మానుయేల్





**రాజధాని ప్రతినిధి, వెలగపూడి :** స్థానిక మరనాత ప్రార్థనామందిరంలో ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు స్వస్థతా ప్రార్థనలు నిర్వహిస్తున్నామని పాస్టర్ .ఇమ్మానుయేల్ తెలిపారు. ఈ ప్రార్థనలకు పరిసర గ్రామాల నుంచి కూడా 300 మంది హాజరవుతున్నారని వారికోసం మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తిగల వారు ఈ ప్రార్థనలకు హాజరై ఏసుప్రభు ఆశీర్వాదాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# రుణాల మంజూరు చేయండి

### లంక భూములకు ప్యాకేజీ ఇవ్వడం లేదని ఫిర్యాదు



**రాజధాని వార్తలు,తుళ్లూరు :** తుళ్ళూరు సిఆర్‌డిఏ కార్యాలయంలో సిఆర్‌డిఏ కార్యాలయంలో సిఆర్‌డిఏ, జిల్లా ఉన్నతాధికారులతో ఇవ్‌నాతే సమావేశమయ్యారు. తరతరాలుగా సాగుచేసుకుంటున్న లంకభూములకు పట్టాలు లేవంటూ సిఆర్‌డిఏ అధికారులు మోసగిస్తున్నారని లింగాయపాలెం, రాయపూడి, బోరుపాలేనికి చెందిన దళిత రైతులు ఫిర్యాదు చేశారు. ఎంజాయ్‌మెంట్ సర్వేలో పేర్లు ఉన్నప్పటికీ అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. తుళ్ళూరుకు చెందిన ఎస్టీలు ఇళ్ళ స్థలాల సమస్యను ప్రస్తావించారు. సిఆర్‌డిఏ భూవ్యవహారాల డైరెక్టర్ బిఎల్ చెన్నకేశవులు రాజధానికి సంబంధించిన పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. రాజధాని విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణ చర్యలు, భూసమీకరణ,మెట్ట, జరీబు భూముల రైతులకు ప్యాకేజీ, ప్లాట్లు పంపిణీ, వ్యవసాయ కూలీలకు పించను, రహదారులు, అపార్టుమెంట్ల నిర్మాణంపై వివరించారు. రైతులకు ప్లాట్లులో చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు 60 వేలకు పైగా ప్లాట్లలో ఇప్పటివరకు 20,470 ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. భూములిచ్చిన మెట్ట రైతులకు కౌలు ఎకరాకు రూ 30వేలు, జరీబు రైతులకు రూ.50 వేలు చెల్లిస్తున్నామని, ఏటా కౌలు 10 శాతం పెరుగుతుందని అన్నారు. కొద్ది పింఛనుతో బతకలేకపోతున్నామని లింగాయపాలేనికి చెందిన పొన్నూరి నాగేశ్వరరావు, లంకల్లో సొసైటీ పేర్లత సాగవుతున్న భూములపై స్పష్టత లేదని రాయపూడికి చెందిన పుట్టా నాగేశ్వరరావు వాపోయారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎఎస్‌పి బి. కృష్టారావు.సిఆర్‌డిఏ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ, విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 98484 42436

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ
ఫోన్ :0863 2343000

**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**

**- మేనేజర్**

ప్రకటనలకు సంప్రదించండి 7680994755


# బిచ్చగాడు వైరల్ ...!



విజయ్ ఆంతోని హీరోగా తెరకెక్కిన బిచ్చగాడు చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. తన తల్లిని బ్రతికించుకోవడం కోసం బిచ్చగాడిగా మారిన కోటీశ్వరుడిగా విజయ్ ఆ పాత్రలో జీవించాడు. అప్పటి వరకు తమతో బిచ్చగాడిగా తిరిగిన విజయ్ ...కోటీశ్వరుడని తెలియడంతో తోటి బిచ్చగాళ్లంతా అవాక్కవుతారు. అయితే అదే తరహాలో తమిళనాడులో జరిగిన ఓ ఘటన ఇపుడు సంచలనం రేపుతోంది. తన కోడలితో గొడవ పడ్డ ఓ కోటీశ్వరుడు...ఇంటి నుంచి వెళ్లిపోయి బిచ్చగాడిగా మారిన వైనం తమిళనాట చర్చనీయాంశమైంది. ఎట్టకేలకు ఆ కుటుంబ సభ్యులు....ఓ గుడి దగ్గర అతడిని గుర్తించడంతో ఈ బిచ్చగాడి కథకు తెరపడింది. ప్రస్తుతం ఈ రియల్ లైఫ్ బిచ్చగాడి ఉదంతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

తమిళనాడులోని విల్లాపురం ప్రాంతానికి చెందిన నటరాజన్ కోటీశ్వరుడు. భార్య, ముగ్గురు కుమారులతో ఉన్న ఉమ్మడి కుటుంబానికి ఆయనే పెద్ద. అయితే కొద్ది నెలల క్రితం నటరాజన్‌కు తన కోడలితో గొడవ జరిగింది. అయితే ఆ గొడవలో కోడలికే కుటుంబ సభ్యులు మద్దతు తెలిపారు. దీంతో తనను ఎవరూ పట్టించుకోవడం లేదని నటరాజన్ అలిగి, తీవ్ర మనస్తాపంతో ఇంటి నుంచి వెళ్లిపోయారు. కొద్ది నెలల నుంచి తిరుపూర్ మురుగన్ ఆలయంలోనే ప్రసాదాలు తింటూ గడిపారు. నటరాజన్ కోసం అతడి భార్యాపిల్లలు చాలా చోట్ల వెతికారు. చివరకు తిరుపూర్ మురుగన్ ఆలయంలో బిక్షగాడి ఉన్న నటరాజన్ ను గుర్తించారు. దీంతో తమను క్షమించమని కోరిన కుటుంబ సభ్యులు అతడిని తమతో పాటు ఇంటికి తీసుకువెళ్లారు. ఇప్పటివరకు తమతో కలిసి ఉన్న బిచ్చగాడు ఓ కోటీశ్వరుడు అని తెలియడంతో తోటి బిచ్చగాళ్లు స్థానికులు ఆశ్చర్యపోయారు.

# యాపిల్ కంపెనీ విలువ రూ.6,86,10,00,00,00,000



**న్యూయార్క్ :** ప్రపంచంలో లక్ష కోట్ల డాలర్ల విలువను అందుకున్న మొట్టమొదటి పబ్లిక్ కంపెనీగా యాపిల్ రికార్డు సృష్టించింది.ఐఫోన్ తయారీ సంస్థ అయిన యాపిల్ మార్కెట్ విలువ.. న్యూయార్క్‌లో నేటి ట్రేడింగ్ తర్వాత ఈ సంఖ్యను చేరుకుంది. ట్రిలియన్ డాలర్లు.. అంటే లక్ష కోట్ల డాలర్లు.. భారత కరెన్సీలో గురువారం నాటి డాలర్ విలువను బట్టి 68.61 లక్షల కోట్ల రూపాయలు.ఆ సంస్థ షేరు విలువ 207 డాలర్లకు (సుమారు రూ. 14,207) పెరిగింది. మంగళవారం నుంచి షేరు విలువ 9 శాతం మేర పెరిగింది.

1980లో మొదటిసారి షేర్ మార్కెట్‌లో లిస్ట్ అయినప్పటి నుంచీ యాపిల్ షేర్ ధర 50,000 శాతానికి పైగా పెరిగింది.1976లో యాపిల్ సహ సంస్థాపకుడు స్టీవ్ జాబ్స్ తన షెడ్డులో ఈ కంపెనీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మొదట్లో మాక్ కంప్యూటర్లతో పేరు తెచ్చుకున్న యాపిల్ సంస్థ తర్వాత స్మార్ట్ ఫోన్లతోను, తదరంతరం యాప్‌లతోనూ లాభాల బాట పట్టింది.

2011లో స్టీవ్ జాబ్స్ మరణించటంతో టిమ్ కుక్ ఈ కంపెనీ బాధ్యతలు చేపట్టారు. ఐఫోన్‌ను మరింత ఆకర్షణీయంగా మలచి యాపిల్ లాభాలను గణనీయంగా పెంచారు.

యాపిల్ తన సరికొత్త ఐఫోన్ మోడల్‌ను ప్రవేశపెట్టడం వల్లనే గతేడాది దాని లాభాలు పెరిగాయని బీబీసీ ఉత్తర అమెరికా టెక్నాలజీ రిపోర్టర్ డేవ్ లీ తెలిపారు. స్టాక్‌మార్కెట్లలో అస్థిరత్వం, చైనా స్మార్ట్ ఫోన్ మార్కెట్ నుంచి వస్తున్న పోటీ నేపథ్యంలో రాబోయే సంవత్సరాల్లో యాపిల్ లాభాలు తగ్గొచ్చని ఆయన తెలిపారు.

"యాపిల్ కంపెనీ, దాని ఉత్పత్తుల పట్ల ఎవరికి ఎలాంటి అభిప్రాయం ఉన్నప్పటికీ.. యాపిల్ ఉత్పత్తులు ప్రపంచాన్ని మార్చాయి. ఇప్పుడు సరికొత్త ఆర్థిక చరిత్రను సృష్టించాయి" అని డేవ్ లీ అభిప్రాయపడ్డారు.

# జగన్ ఫిట్‌నెస్ మంత్రా



జగన్ పాదయాత్ర 220 రోజులు దాటేసి సాగుతూనే ఉంది.పాదయాత్రలో జగన్ కు ప్రధానంగా ఎదురవుతున్న సమస్య కాళ్లకు బొబ్బలు రెగ్యులర్‌గా ఓ కూలింగ్ ఆయింట్‌మెంట్ తప్పనిసరి.. దీనికితోడు ఆయనకు డస్ట్ అలర్జీ వేలాది మంది నడుమ రోజంతా నడుస్తూ, మాట్లాడుతూ, కలుస్తూ ఉండటం వల్ల జగన్ కు అప్పుడప్పుడూ కాస్త సమస్య వస్తోంది.పశ్చిమ గోదావరి జిల్లా పాదయాత్రలో ఓరోజు వడదెబ్బ, అలర్జీ వల్ల జలుబు, జ్వరంతో ఆరోజుకు బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది కూడా..! తన వెంట ఓ పర్సనల్ డాక్టర్ ఎప్పుడూ ఉంటారు. మరో డాక్టర్ వారం వారం వచ్చి చూస్తారు.

జగన్ యాంటీ బయాటిక్స్ దగ్గరికి రానీయరు. ఓరోజు 103 డిగ్రీల జ్వరం వస్తే కేవలం పారసిటమాల్ టాబ్లెట్ వేసుకుని, తెల్లారి 100 డిగ్రీల జ్వరంతోనే పాదయాత్ర స్టార్ట్ చేసిన మొండి ఘటం. జగన్‌కు ఎదురయ్యే మరో ప్రధాన సమస్య డీహైడ్రేషన్ ఎండ, చెమట, దుమ్ముతో చొక్కా తడిసి పోతున్నా సరే, షర్ట్ మార్చడు పైగా మధ్యమధ్యలో ఎవరైనా కలిస్తే దండాలు పెట్టడం, చేతులు ఊపడం, వారి కష్టాలు వింటూ పాదయాత్ర సాగుతుంది. ఇక మిగతా సమయమంతా బ్రిస్క్ వాక్ మెల్లిగా నడవడు సో, డీహైడ్రేషన్‌కు గురిగాకుండా ఉండేందుకు ఎక్కువగా లిక్విడ్స్ తీసుకుంటున్నాడు

మరో విశేషం ఏమిటంటే పాదయాత్ర సందర్భంగా నాన్-వెజ్ మానేసి, ఎక్కువగా ప్రొటీన్లు ఉండే తేలికపాటి ఆహారం తీసుకుంటూ జీర్ణక్రియ వ్యవస్తను జాగ్రత్తగా చూసుకుంటున్నారు.

### 'నిన్ను నమ్మము బాబు' యాత్రకు రెడీ




నిన్నునమ్మను బాబు యాత్రకోసం వైసీపీ 525 వాహనాలు సిద్ధం చేస్తోంది. రోజుకు ఒక గ్రామం చొప్పున మూడు నెలలు సందర్శించవలసిఉంటుంది అందుకు గాను ప్రతి అసెంబ్లి నియోజకవర్గ సమన్వయకర్తకు 3 వాహనాలు ఇవ్వడానికి వాహనాలు సిద్ధం చేశారు.

గ్లూకోజు నీళ్లతో కూడిన ఓ ఫ్లాస్కు తన వెంట వస్తుంది. ఆ నీళ్లతో డీహైడ్రేషన్ బారిన పడకుండా చూసుకుంటున్నాడు. రాత్రి పడుకోవడం ఎంత ఆలస్యమైనా, ఉదయమే నాలుగున్నరకు లేవాల్సిందే యోగ, ఏరోబిక్, కార్డియాక్, రెగ్యులర్ పుషప్స్ కలగలిపిన తనదైన స్టయిల్ ఎక్సర్‌సైజు చేస్తాడు నడక నడకే.., వ్యాయామం వ్యాయామమే దేని కోటా దానిదే నెలల తరబడీ సాగే పాదయాత్రకు తగిన స్టామినా కోసమన్నమాట..!

# స్వాతంత్ర్య సమరంలో మైనార్టీలు

**ఉత్తర ముంబై కి చెందిన బీజేపీ ఎంపీ గోపాల్ శెట్టి క్రైస్తవులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొనలేదని , బ్రిటీషువారికి సహకరించారని విమర్శించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తరచుగా అశాస్త్రీయమైన, చరిత్రను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చాలా చేస్తుంటారు.అందులో ఇది ఒకటి. వాస్తవానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో సిద్ధించలేదనేది అందరికీ తెలిసిందే.. 64 ఏళ్ల శెట్టి వ్యాఖ్యలతో బీజేపీకి సంబంధంలేదని ఆపార్టీ ఎమ్మెల్యే, అధ్యక్షుడు అశీష్ షెల్లార్ వెల్లడించనప్పటికీ ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ప్రజల్లో ఈ భావన తొలగించేందుకే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న క్రైస్తవులు, ముస్లింల గురించి క్లుప్తంగా సమాచారం ఇస్తున్నాం.**

### ఉప్పుసత్యాగ్రహంలో థరేవ్‌తుండియిల్లా టైటస్




కేరళలోని మరమన్ లాగే స్వాతంత్ర్య సమరయోధుల పోరాట చరిత్రలో ప్రముఖుడు థరేవ్‌తుండియిల్లా టైటస్. 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గాంధీజీ సబర్మతీ ఆశ్రమంలో కార్యనిర్వాహవర్గ కార్యదర్శిగా పనిచేశారు. గాంధీజీ ఆయనను టైటస్‌జీ అని ప్రేమగా పిలుచుకునే వారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన సేవలకు గాను 500 నోట్లపై దండిమార్చిలో పాల్గొన్న వారిలో ఆయన ఫొటోను కూడా భారత ప్రభుత్వం ప్రచురించింది.

### దండిలో పాల్గొని జైలుపాలైన పాల్ రామస్వామి

ఈయన కూడా స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని అంకితం చేసిన వారు. దండి సత్యాగ్రహంలో పాల్గొన్న ఆయనను బ్రిటీషు ప్రభుత్వం తిరుచిరాపల్లి జైల్లో పెట్టింది. అప్పటికి ఆయన బిషప్ హార్బెట్ కాలేజీలో విద్యార్థి.

### స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన బ్రహ్మదేవ్ బట్టాచార్య


స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడమే కాకుండా 'సంధ్య' అనే పత్రికకు ఎడిటర్‌గా పనిచేశారు. దీంతో దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను పెల్లుబికేలా చేశారు. ఈయన బ్రాహ్మణుడైనప్పటికీ క్రైస్తవత్వాన్ని స్వీకరించారు.

### దేశద్రోహం కేసులో జైలుకెళ్లిన కాళీ చరన్ బెనర్జీ

బెంగాల్‌కు చెందిన ఆయన ప్రసిద్ధ లాయర్ కాంగ్రెస్ ఉండి అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. వేదాంత పరమైన క్రిస్టియన్ ఫిలాసఫీని, వేతాంతపరమైన తోమిజంను వ్యాప్తి చేశారు. ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసిన బ్రిటీషు ప్రభుత్వం కోల్‌కత్తాలో ఖైదు చేసింది.

### ట్రావన్ కోర్ ఝాన్సీలక్ష్మీబాయ్ ల అక్కమ్మ చెరియన్

ఈమెను అందరూ ట్రావన్‌కోర్ ఝాన్సీ లక్ష్మీ బాయ్ అనేవారు. టీచరు ఉద్యోగానికి రాజీనామా చేసి ఆమె స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. తంపనూర్ నుంచి ప్యాలెస్ ఆఫ్ మహారాజ చితిర వరకు చేపట్టిన ర్యాలీతో తిరునల్ బలరామ వర్మ ఆగ్రహం చెంది రాష్ట్ర కాంగ్రెస్‌పై నిషేధం విధించారు. ఆవిడ జీవిత విశేషాలను ఒరు సమరం (అక్కమ్మ చెరియన్ ఆటోబయోగ్రఫీ లైఫ్ ఈజ్ ఎ స్ట్రగుల్ ఆటోబయోగ్రఫీ ) చదవవచ్చు. ఆమె ధైర్యసాహసాలను విన్న గాంధీజీ ట్రావన్‌కోర్ ఝాన్సీ రాణి అనేవారు. బ్రిటీషు ప్రభుత్వం జారీ చేసిన నిషేదాజ్ఞల ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు 1939లో ఆమెను అరెస్టు చేశారు.



అక్కమ్మ



జార్జ్ జోసఫ్



జోచిమ్ – వైలెట్ ఆల్వా

### క్రైస్తవులకు భాగస్వామ్యం కల్పించిన కుమారప్ప

కుమారప్ప పేరుమోసిన కాంగ్రెస్ వాది, సత్యాగ్రహానికి బలమైన మద్దతు దారుడు, ఆయనే జాతీయోద్యమంలో క్రిస్టియన్లకు భాగస్వామ్యం కల్పించారు. మహాత్మాగాంధీ నడిపిన వారపత్రిక 'యంగ్ ఇండియా' కు ఆయన వ్యాసాలు రాసేవారు. తదనంతరం ఆయన ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన రాసిన వ్యాసాలతో ఆయనకు ఏడాదిన్నర జైలు శిక్ష విధించారు. అయితే ఆయన రెండు రోజుల్లోనే విడుదల అయ్యారు. కారణం గాంధీ–ఇర్విన్‌ల ఒడంబడిక..క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన రహస్య కార్యకలాపాల్లో పాల్గొన్నారు. దీంతో ఆయనను అరెస్టు చేయగా, కోర్టు రెండున్నరేళ్ల కఠినకారాగార శిక్ష విధించి జబల్‌పూర్ కేంద్ర కారాగారానికి పంపారు. ఆయన 1945 వరకు అక్కడే ఉన్నారు. 1947 జూలైలో లండన్‌లో జరిగిన భారతీయ ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొనానరు. కాంగ్రెస్‌లో ప్రముఖ నాయకుడిగా ఎదిగిన ఆయన ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జయప్రకాష్ నారాయణ్ 'స్థానే' అవకాశం వచ్చినా ఆయన తిరస్కరించారు. ఇలా ఎందరో మహాను భావులు కులాలకు మతాలకు అతీతంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. విద్యార్థి నాయకుడిగా జోఅచ్చిమ్ ఆల్వా స్వాతంత్ర్యానికి అసాధారణ త్యాగాలు చేశాడు. ప్రపంచ మానవులంతా ఒక్కటే అని సహజీవనం మంచిదని తెలిపాడు. చార్లీస్ ఫ్రీర్ ఆండ్రూస్ ఇంగ్లాడు చర్చిమత బోధకుడిగా ఉంటూ గాంధీ మహాత్ముడిని దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి వచ్చేట్లు చేయడమే కాకుండా ఆయనకు సన్నిహిత స్నేహితుడిగా ఉన్నాడు. ఆయన విద్యావేత్త..సంఘసంస్కర్త కూడా..జార్జి జోసెఫ్ మొదటి బ్యాచ్ బారిస్టర్ పట్టా పుచ్చుకున్న వారిలో ఒకరు. సహాయ నిరాకరణలో ఆయన జైలు కెళ్లారు.

### రాజ్యసంక్రమణపై రణభేరి షేక్ బికారి

సామ్రాజ్యవిస్తరణ కోసం రాజ్యసంక్రమ బిల్లును ప్రవేశపెట్టిన జనరల్ దల్హౌసీ ప్రభుత్వంపై రణభేరిని సాగించిన వీరుడు షేక్ బికారి సాహెబ్..ఆంగ్లేయుల చర్యలపై అసంతృప్తితో ఉన్న స్వదేశీ పాలకులను సమైఖ్యపరచి రాయగఢ్‌లోని ఆంగ్లేయుల సైనిక స్థావరాలపై దాడి చేసి విజయం సాధించారు. ప్రతీకారంగా ఈస్టు ఇండియా కంపెనీలు రాంగఢ్ చేరుకొని భీకర యుద్ధాన్ని చేశాయి. బికారి బృందం వద్ద ఆయుధాలు అయిపోవడంతో వడిసెల, బాణాలతో యుద్ధం చేశారు. స్వదేశీయుల ధనకాంక్షను తెలుసుకున్న బ్రిటీషు అధికారులు వారిని లోబరచుకొని బికారీ స్థావరం తెలుసుకొని 1858లో ఆయనను పట్టుకొని విచారణలేకుండా చెట్టుకు ఉరితీశారు. కమాండెంట్ మెక్‌డోనాల్డ్ ఆయన్ను గురించి రాస్తూ షేక్ బికారీ తిరుగుబాటు దారులందరిలోనూ ప్రమాదకారి అని పేర్కొన్నాడు. దీన్ని బట్టే ఆయనకు బ్రిటీషు సైన్యం ఎంతగా భయపడిందో తెలుస్తోంది.

### జాతిని ఏకం చేసిన మీర్ నిసార్ అలీ

పశ్చిమ బెంగాల్‌లోని నర్కేల్ బరియాలో సన్నకారు రైతు కుటుంబంలో జన్మించిన మీర్ నిసార్ అలీ (టిటు మీర్) చిన్నతనంలో వస్తాదుగా పేరుపొందారు. నర్కేల్ బరియాలోని హైదర్‌పూర్‌లో ఆయన ధార్మిక బోధనలు చేస్తుండేవారు. ఆకాలంలోనే ఈస్టిండియా అధికారులు జమీందారీలు, పెద్దలు ప్రజలపై సాగిస్తున్న దురాగతాలు,దోపిడీని ప్రత్యక్షంగా చూసి వారి ఆక్రందనలకు చలించారు. ధార్మిక కార్యక్రమాలతోపాటు ప్రాపంచిక సమస్యల పరిష్కారానికి ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు. జమీందారీలకు మద్దతుగా నిలుస్తున్న ఆంగ్లేయుల బలగాలను సాయుధంగా ఎదుర్కొన్నారు. టిటూ మీర్ సాహస కార్యాలద్వారా కులమతాలకు అతీతంగా వేలసంఖ్యలో ప్రజలు ఆయన వెంట నడిచారు. 1831 నవంబరు 19న బ్రిటీషు సైనికులు నర్కేల్ బరిలోని కోటను ముట్టడించగా శత్రువులతో పోరాడుతూ, గాయపడి కుప్పకూలిన సయ్యద్ మీర్ నిసార్ అలీ చికిత్సపొందుతూ 1832లో మృతి చెందారు.



షేక్ బికారి



మౌలానా



మీర్ నిసార్ అలీ





**ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల వారసులను విదేశీయులుగా, రెండోతరగతి పౌరులుగా, మూకదాడుల చేస్తూ అభద్రతాభావాన్నికి గురిచేస్తున్న నేటి పాలకులు ఆనాటి బ్రిటీషు ప్రభుత్వానికి వత్తాసు పలికారన్నది సత్యం. ముస్లింల పేరు ఎత్తటమే దేశద్రోహంగా పరిగణించే ఈ జమానా సావర్కర్ మతోన్మాదానికి, హింసోన్మాదానికి అనుగుణంగా నడుచుకునే వారే.. ఆయన నిజరూపం ఇక్కడ చూడండి.**

### మాతృభూమికోసం ప్రాణాలర్పించిన మౌలానా

మాతృభూమి కోసం వ్యక్తి బలికావడం ఆవ్యక్తికి ఆ భూమిపై ఉన్న మమకారానికి గుర్తు. మౌలానా పీర్ అలీఖాన్ 1820లో జ్ఞాతతృష్టతో ఇల్లువదలి, అరబిక్,పర్షియన్ ఉర్దూ, భాషల్లో ప్రావీణ్యం సంపాదించి, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న స్థానిక విప్లవకారులతో కలసి పోరాడారు. ఆయన బీహార్‌లోని ధనాపూర్‌లో ఆంగ్లేయుల సైనిక స్థావరంపై దాడి చేశాడు. దీంతో ఆగ్రహించిన సైనికులు 1857జూలై 4న అరెస్టు చేశారు. దీన్నే 'పాట్నా కుట్ర కేసు' అంటారు. బ్రిటీషు ప్రభుత్వం ఆయన్ను చిత్ర హింసలకు గురిచేసింది. అయినా మొక్కవోని ధైర్యంతో ఆయన ఇలాచెప్పారు. బలమైన స్వేచ్ఛాకాంక్షతో స్వాతంత్ర్యం కోసం రక్షతర్పణం సిద్ధమవుతున్న ఈ పుడమి పుత్రులు నిలువరించడం మీవల్ల కాదన్నాడు.. మా రక్త బిందువులతో ప్రజల్లో వేడిపుడుతుంది. వాటిలో మరు మాడి మసైపోవడం ఖాయం అని చెప్పాడు. దీంతో ఆయన చేతులకు,కాళ్లకు బిగుతైన బేడీలు వేసి బ్రిటీషు సైనికులు పైశాచిక ఆనందం పొందారు. 1857 జైలై 7న ఉరికొయ్యపై చిరునవ్వుతో వేలాడుతూ మృత్యువును ఆహ్వానించాడు.
స్వాతంత్ర్య కాంక్షను పెంచిన హాజీ, స్వదేశంలోని ప్రజలను దౌర్జన్యాల నుంచి రక్షించాలని ఈస్టిండియా కంపెనీ బలగాలపై శంఖారావం పూరించిన యోధుడు మీర్ ఖాశిం అలీ ఖాన్, అత్యున్నత రాకెట్ ఆయుధాలతో తిరగబడ్డ టిపూ సుల్తాన్ , ఇంకా ఎందరో ప్రముఖులు ఈ దేశాన్ని దాస్యవిముక్తికి ప్రాణార్పణం చేశారు. – బోస్

# దుర్గగుడిలో చీర మాయంపై సాకులతో సరి




**రాజధాని వార్తలు ప్రతినిధి, విజయవాడ :** విజయవాడ దుర్గగుడిలో అమ్మవారికి సారె రూపంలో వచ్చిన చీర మాయమైన ఘటనలో పోలీసులు, దుర్గగుడి అధికారులు సాకులతో సరిపెడుతున్నారు. భక్తులు చీర తెచ్చినట్లు రికార్డుల్లో నమోదు కానందున పోలీసులకు ఫిర్యాదు చేయలేమని దుర్గగుడి అధికారులు అంటున్నారు. అదే సమయంలో తమకు భక్తుల నుంచి గానీ, అధికారుల నుంచి గానీ ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని పోలీసులు చెబుతున్నారు. విషయం తెలిసిన వెంటనే దుర్గగుడికి వచ్చిన పోలీసులు.. భక్తులు, అర్చకులు, పాలకమండలి సభ్యులను విచారించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ ద ృశ్యాలను పరిశీలించారు. ఆ తర్వాత మాత్రం చర్యలకు మాత్రం వెనుకంజ వేస్తున్నారు. నిబంధనల మేరకు ఫిర్యాదు వస్తేనే కేసు నమోదు చేస్తామని చెబుతున్నారు. అయితే అమ్మవారికి ఆ చీర సమర్పించిన భక్తులు సూర్యనారాయణ, వసుంధర మాత్రం పాలకమండలి సభ్యుడు పెంచలయ్య విజ్ఞప్తి మేరకే తాము పోలీసులకు ఫిర్యాదు చేయలేదని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఘటనపై ఉన్నతాధికారులకు చెప్పినా పట్టించుకోకపోవటంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నేడు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# మానవ విధ్వంసం

### హిరోషిమా, నాగసాకిలపై అణ్వస్త్ర దాడులు

1945 లో రెండవ ప్రపంచ యుద్ధం చివరి దశలో జపాన్ నగరాలైన హిరోషిమా, నాగసాకిలపై అమెరికా రెండు అణుబాంబు దాడులు చేసింది. 1945 ఆగస్టు 6, 9 తేదీల్లో జరిగిన ఈ దాడుల్లో కనీసం 1,29,000 మంది మరణించారు. మానవ చరిత్రలో అణ్వాయుధ దాడులు జరిగినది ఈ రెండు సంఘటనల్లో మాత్రమే. ఈ దాడులు చేసే ముందు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ మద్దతు తీసుకుంది.యుద్ధం చివరి ఏడాదిలో మిత్రరాజ్యాలు జపానును ఆక్రమించుకునేందుకు సిద్ధపడ్డాయి. దీనికి ముందు అమెరికా సాంప్రదాయిక బాంబుదాడులు చేసి 67 జపాన్ నగరాలను ధ్వంసం చేసింది. 1945 మే 8 న, హిట్లరు ఆత్మహత్య చేసుకున్న కొద్దిరోజులకు, జర్మనీ లొంగుబాటు ఒప్పందంపై సంతకం చెయ్యడంతో ఐరోపాలో యుద్ధం ముగిసింది. 1945 ఆగస్టు నాటికి మన్‌హట్టన్ ప్రాజెక్టు రెండు రకాల అణుబాంబులు తయారు చేసింది. మారియానా ద్వీపాల్లోని టినియన్ నుండి ఈ బాంబులను మోసుకెళ్ళేందుకు అమెరికా వైమానిక దళం బోయింగ్ 29 సూపర్‌ఫోర్ట్రెస్‌ను సమకూర్చుకుంది.

నాలుగు జపాను నగరాల మీద అణుబాంబులు వెయ్యాలని జూలై 25 న ఆదేశాలు జారీ అయ్యాయి. ఆగస్టు 6 న అమెరికా హిరోషిమాపై యురేనియం గన్ రకం బాంబును (లిటిల్ బాయ్) వేసింది. లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు జపానుకు చెప్పాడు. లేదంటే "చరిత్రలో ఎన్నడూ చూడని వినాశనం ఆకాశం నుండి వర్షిస్తుందని" హెచ్చరించాడు. మూడు రోజుల తరువాత, ఆగస్టు 9 న ప్లుటోనియమ్ ఇంప్లోజను రకం బాంబును (ఫ్యాట్ మ్యాన్) నాగసాకిపై వేసింది. రెండు నుండి నాలుగు నెలల్లోపున హిరోషిమాలో 90,000 నుండి146,000 మంది వరకు, నాగసాకిలో 39,000 నుండి 80,000 మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. వీరిలో దాదాపు సగం మంది మొదటిరోజునే మరణించారు. ఆ తరువాతి నెలల్లో కాలిన గాయాలు, రేడియేషన్, ఇతర గాయాలతో అనేక మంది మరణించారు. మరణించినవారిలో ఎక్కువమంది సాధారణ పౌరులే. లక్షకు పైగా ప్రాణాలను బలితీసుకున్న ఈ అణుదాడుల నైతికత నేటికీ చర్చాంశమే.



ఇమ్రాన్ ఎస్

# 11న ఇమ్రాన్ పట్టాభిషేకం

### హాజరుకానున్న క్రికెట్ దిగ్గజాలు

పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఆగస్టు 11న ప్రమాణస్వీకారం చేస్తానని పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్(పీటీఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్ (64)తెలిపారు. ఖైబర్ ముఖ్యమంత్రి ఎవరన్నదీ ఆయన త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలిసింది. జూలై 25న జరిగిన పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల్లో 272 స్థానాలకు జరిగిన ఎన్నికలో పీటీఐ 116 సీట్లను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవిర్భమైంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మోజార్టీ రాకపోవడంతో ఇమ్రాన్‌ఖాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడంపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ ఏర్పాటుకు 172 మంది సభుల మద్దతు అవసరం కాగా వీరిలో 137 మంది నేరుగా పార్లమెంటుకు ఎన్నికకావాల్సి ఉంది. ఇతర సభ్యుల కోసం ఇమ్రాన్‌ఖాన్ ఇప్పుదికే ముత్తహిద ఖవుమి మూవ్‌మెంట్ పాకిస్థాన్, గ్రాండ్ డెమొక్రటిక్ అలయెన్స్. పీఎంఎల్–భ్వాయిద్. బలూచిస్తాన్ అవామీ పార్టీ, ఇతర స్వతంత్ర సభ్యులతో సంప్రదింపులు జరిపారు. ఇప్పటికే జీడీఏ, ఎంక్యూఎం–పీ, పీఎంఎల్–క్యూ, అవామీ ముస్లిం లీగ్ పార్టీలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఇమ్రాన్ పార్టీలు మద్దతు పెరిగింది.

ప్రజల ప్రయోజనాల మేరకే తాను ప్రధానిగా బాధ్యతలు చేపడుతున్నట్లు ఇమ్రాన్ తెలిపారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అధినేత, మాజీ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ ప్రమాణ స్వీకారోత్స వానికి తాము హాజరవుతామని భారత దిగ్గజ క్రికెటర్లు తెలిపారు. పాకిస్థాన్ నూతన ప్రధానిగా ఇమ్రాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తనను ఆహ్వానించడాన్ని గౌరవంగా భావిస్తానని భారత మాజీ క్రికెటర్, పంజాబ్ మంత్రి నవజ్యోత్ సింగ్ సిద్ధూ చెప్పాడు. ఇమ్రాన్ ఖాన్ కెప్టెన్సీలో 1992లో పాక్ జట్టు వన్డే ప్రపంచకప్ నెగ్గిన విషయాన్ని సిద్ధూ ప్రస్తావించారు. భారత్–పాక్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు అభివృద్ధి చేసేందుకు ఇమ్రాన్ కృషి చేస్తారని ఆయన ఆకాంక్షించాడు. ఇదే విషయంపై హర్యానా 'హరికేన్' కపిల్‌దేవ్ స్పందించాడు. ఇమ్రాన్ నుంచి ఆహ్వానం అందిందో లేదో ఇంకా చెక్ చేసుకోలేదన్నాడు. ఒక వేళ ఇమ్రాన్ నుంచి తనకు ఆహ్వానం అందినట్లయితే కచ్చితంగా పాకిస్తాన్ వెళ్లి ప్రధానిగా ఇమ్రాన్ ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తానని చెప్పాడు. అయితే భారత ప్రభుత్వంతో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటానని కపిల్ స్పష్టం చేశాడు. కాగా, టీమిండియా తొలిసారి 1983లో వన్డే ప్రపంచ కప్ నెగ్గింది కపిల్ సారథ్యంలోనే.







**ఇమ్రాన్ పాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే కార్యక్రమానికి భారత దిగ్గజ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, నవజ్యోత్ సింగ్ సిద్ధూలతో పాటు బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్‌కు సైతం ఇమ్రాన్ ఆహ్వానం పంపించారని పీటీఐ ప్రతినిధులు వెల్లడించారు. కాగా, తనకు ఇంతవరకు ఎలాంటి ఆహ్వానం అందలేదని ఆమిర్ వెల్లడించాడు. గవాస్కర్ ఇంకా స్పందించాల్సి ఉంది.**

పాకిస్థాన్ 11వ ప్రధానిగా ఇమ్రాన్ ప్రమాణస్వీకారానికి సార్క్ దేశాల అధినేత (విదేశీ నేతలు)ను ఆహ్వానించడం లేదని పాక్ విదేశాంగ శాఖ తాజాగా వివరణ ఇచ్చింది. ఇమ్రాన్‌కు అత్యంత సన్నిహితులైన కొందరు విదేశీ వ్యక్తులను మాత్రమే ఆహ్వానించినట్లు తెలిపింది.ఇవాన్–ఇ–సదర్ లేదా ప్రెసిడెంట్ హౌస్‌లో సాధారణంగా ఈ ప్రమాణ స్వీకరణ వేడుకను నిర్వహించాలని ఇమ్రాన్ ఖాన్ భావిస్తున్నట్లు పీటీఐ అధికార ప్రతినిధి ఫవాద్ చౌదరీ వెల్లడించారు.

పాక్ ఎన్నికల ప్రచారంలో మూడో స్థానంలో ఉన్న క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పార్టీ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) అనూహ్యంగా ఎన్నికల్లో విజయం సాధించింది. ప్రజాస్వామ్యానిదే పై చేయంటూ నవాజ్‌షరీఫ్ తీసుకున్న నిర్ణయాలు ఆ దేశం సైన్యానికి నచ్చలేదు. దీంతో సైన్యం, తీవ్రవాద గ్రూపులు పీటీఐకి సహకరించాయని, రిగ్గింగ్, లెక్కింపులో అక్రమాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటర్ సర్వీసెస్ ఏజెన్సీ (ఐఎస్ఐ) ఆయనకు సహకరించిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన పీఎంఎల్ఎన్ పార్టీ 60 స్థానాలు గెలుచుకొంది. బిలావల్ భుట్టో ఆధ్వర్యంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 40 సీట్లుకు పరిమితమైంది. ఇతరులకు 55 స్థానాలు లభించాయి. నవాజ్ షరీఫ్‌ను, ఆయన కుమార్తె మరియంను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా న్యాయస్థానం ద్వారా అవరోధం కలిగించడమే కాకుండా వారిని అరెస్టు చేసి ఆ పార్టీని బలహీనపర్చారు. పాక్ ఓటర్లు విధిగా ఇమ్రాన్‌ఖాన్‌కు పట్టంకట్టేలా చేయగలగడంలో సైన్యం విజయం సాధించిందని అక్కడి పౌర సమాజమే విమర్శిస్తోంది.

**వాస్తవానికి ఇమ్రాన్‌ఖాన్‌కు, సైన్యానికి లింక్ 2014 లో ఏర్పడింది. ఇస్లామాబాద్‌లో ధర్నా చేసి నగరాన్ని స్తంభింపచేయడానికి ఇమ్రాన్‌ఖాన్‌కు సైన్యం పూర్తిగా సహకరించింది. అప్పటినుంచి ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సైన్యం అన్ని రంగాలను శాసిస్తూ వచ్చింది. ఈ ఎన్నికల్లో సైన్యం పాత్ర గురించి ఒక్కమాటగా చెప్పాలంటే.. పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు జరిగితే అక్కడికక్కడే విచారించి శిక్ష విధించడానికి మెజిస్టీరియల్ అధికారులు సైన్యం చేతికి అప్పగించారు. మీడియా సంస్థలపై ఆంక్షలు విధించి, జియో న్యూస్ ప్రసారాలను, డాన్ పత్రిక పంపిణీని అడ్డుకున్నారు. ఇలా సైన్యం అండదండలతో ఇమ్రాన్ పార్టీ గెలిచినా పూర్తి మెజార్టీని దక్కించుకోలేక పోయిందంటే అక్కడి పౌరుల్లో ప్రజాస్వామ్య భావన బలంగా కుదురుకుందన్న వాస్తవాన్ని వెల్లడిస్తోంది.**

అల్లాహొ అక్బర్ తెహ్రీక్ (ఏటీటీ) పేరిట పోటీ చేసిన జమాత్ ఉద్ దవా చీఫ్, ఉగ్రవాది హాఫీజ్ సయీద్ అభ్యర్థులను మొత్తంగా చిత్తుగా ఓడించడం ద్వారా తాము ఉగ్రవాదానికి మద్దతునివ్వడం లేదని ప్రజలు నిరూపించారు. ఇమ్రాన్ ఖాన్ తొలినుంచి భారత్ వ్యతిరేకి. ఎన్నికల ప్రచారంలోనూ భారత వ్యతిరేకతను బలంగా ప్రదర్శించారు. అయితే ఫలితాలు వెలువడిన తర్వాత ఇమ్రాన్ దేశప్రజలనుద్దేశించి గురువారం చేసిన ప్రసంగం దానికి భిన్నంగా సాగింది. భారత్ ఒక అడుగు ముందుకు వేస్తే తాను రెండు అడుగులు వేసి సత్సంబంధాలు నెలకొంటానని అన్నారు. అయితే ఆయన మాటల్లో విశ్వసనీయత ఉంటుందని భావించాల్సిన పనిలేదు. జిన్నా కోరుకున్న పాకిస్థాన్‌ను సాధించడమే తన లక్ష్యమని స్పష్టంచేశారు. మూడున్నరేళ్లుగా సైన్యంతో చెలిమి చేసిన వ్యక్తిగా ఇమ్రాన్‌కు దాని అభిమతమేమిటో తెలుసు. దేశంలో పౌర ప్రభుత్వం అత్యంత బలహీనంగా ఉండడం, తన కనుసన్నల్లో పాలన నడవడం, మరీ ముఖ్యంగా భారత్‌తో సంబంధాల విషయంలో తన మాటే చెల్లుబాటు కావడం అనేది పాక్ సైన్యం ప్రధాన ధ్యేయం. ఇమ్రాన్‌ఖాన్ భారత్‌తో చెలిమి చేస్తారనడానికి లేదు.ఇందుకు ఆయన చేసిన ప్రసంగమే ఇందుకు సాక్ష్యంగా కనిపిస్తోంది. కాశ్మీరీ అంశమే ఉభయదేశాల మధ్య ప్రధాన ఆటంకమనీ, దానిని చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునీ, వాణిజ్యాన్ని పెంచుకుంటే మొత్తం ఉపఖండానికి మేలు జరుగుతుందని ఇమ్రాన్‌ఖాన్ పేర్కొన్నారు. భారత మీడియా తనను ఒక బాలీవుడ్ విలన్ మాదిరిగా చిత్రీకరించినా, అందరికంటే అత్యధికంగా భారత్‌ను ప్రేమించే తాను సత్సంబంధాలే కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. కానీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆయన కాశ్మీర్ అంశాన్ని భద్రతామండలి తీర్మానంతో ముడిపెట్టడం, ఇప్పుడు కాశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని మాట్లాడం ఆయన ద్వంద్వ వైఖరికి సంకేతం. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం గురించిగానీ, భారత వ్యతిరేక కార్యకలాపాలను తమ భూభాగం నుంచి అనుమతించమని కానీ ఆయన ఒక్కమాట కూడా చెప్పలేదు. **ఉభయదేశాల మధ్య సానుకూల వాతావరణం ఏర్పడాలంటే ఇమ్రాన్ ఖాన్ ముందుగా తమ సైన్యాన్ని తన చెప్పుచేతుల్లోకి తీసుకోవాలి, మత భావజాలాన్ని పక్కనబెట్టి ఆచరణాత్మక ప్రణాళికతో ముందుకుసాగే పాలన రావాలి.** అప్పుడే భారత్–పాక్ మధ్య శాంతి స్నేహసంబంధాలు వికసించడానికి అనువైన వాతావరణం నెలకొంటుంది.



– ఖాన్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com